

P.S.R. పిక్చర్స్ వారి
మాయా మశ్చీంద్ర
బాబూభాయి మిస్త్రీ
పింజల సుబ్బారావు

నటీనటులు

నటరత్న, పద్మశ్రీ ఎన్.టి. రామారావు	: కుమారి వాణిశ్రీ
రామకృష్ణ	: కుమారి కాంచన
కాంతారావు	: కుమారి ధనశ్రీ
కె.వి. చలం	: అనిత
ఆర్జా జనార్ధనరావు	: పి.ఆర్. వరలక్ష్మి
పి.జె. శర్మ	: కల్పన
	: ఆషారాణి

టెక్నీషియన్స్:

కథ, మాటలు	: గబ్బిట వెంకట్రావు
కెమెరా	: కె. ఎస్. ప్రసాద్
సంగీతం	: సత్యం
పాటలు	: డా॥ సి. నారాయణరెడ్డి, ఆరుద్ర, దాశరథి,
	: గబ్బిట వెంకట్రావు, శ్రీశ్రీ
నేపథ్యగానం	: ఎస్. పి. బాలసుబ్రమణ్యం, పి. సుశీల
	: ఎస్. జానకి, రామకృష్ణ పి. బి. శ్రీనివాస్
కూర్పు	: బి కందస్వామి
నృత్యం	: వెంపటి సత్యం
కళ	: కుదరవల్లి నాగేశ్వరరావు
సహాయకుడు	: పింజల వెంకటేశ్వరరావు
మేకప్	: పీతాంబరం: సాంబయ్య, మాధవయ్య
దుస్తులు	: మోకా రామారావు, అప్పారావు
శిరోజాలంకరణ	: కమల, రాము
కో-డైరెక్టర్	: ఎన్. రమేష్
సహాయ దర్శకులు	: ఎమ్.వి. సుబ్బారావు, అంబాలాదావే
	: జి. యుగంధరశర్మ బి ఏ.
స్టిల్స్	: పి ఎన్. రామస్వామి,(విజయలక్ష్మి ఫోటో స్టూడియో)
సాంగ్స్, రికార్డింగ్ & రీ-రికార్డింగ్	: స్వామినాథన్ (విజయాగార్డెన్స్)
ప్రెస్ పబ్లిసిటి	: విజయా పబ్లిసిటీస్
ప్రెస్ రిలేషన్స్	: శ్రీకృష్ణ
పబ్లిసిటీ డిజైన్స్	: వెంకటేశ్వర్
స్టూడియో	: వాహిని, వాసు
లాబరేటరీ	: ఫిలిం సెంటర్ (మద్రాస్)
నిర్మాత	: శ్రీ పింజల సుబ్బారావు

స్పెషల్ ఎఫెక్ట్స్ & దర్శకత్వం : బాబూభాయిమిస్త్రీ

"మాయామశ్చీంద్ర"

(ఈస్ట్‌మన్ కలర్)

క్షీరసాగర మథనంలో లభించిన అమృతాన్ని శ్రీ మహావిష్ణువు జగన్మోహిని రూపం ధరించి దానవులను మోసగించి, దేవతలకు పంచుతాడు. ఆ సంగతి నారదుని వలన విని శంకరుడు విష్ణువును చులకనగా మాట్లాడుతాడు. మోహిని మాయాజాలం జితేంద్రియుడైన తన చెంత చెల్లదని పలుకుతాడు.

అరణ్యంలో ఒక అపురూపలావణ్యవతియైన సుందరిని కొందరు దుష్టులు బలాత్కరిస్తారు, ఆమె శంకరుని సహాయం కోసం ప్రార్థిస్తుంది. శంకరుడు ప్రత్యక్షమై ఆ దుర్మార్గుల్ని తరిమి వేస్తాడు. ఆ సుందరి అందచందాలకు పరవశుడై తనను పెండ్లాడమని ప్రాధేయపడతాడు. మహా విష్ణువు నిజరూపం ధరించి శంకరుని చంచలత్వానికి పరిహసిస్తాడు. ఇదంతా విష్ణుమాయగా గ్రహించిన శంకరుడు తన భంగపాటుకు ప్రతీకారం చేస్తానని శపథం చేస్తాడు.

దానవులను వంచించుటకూ, శంకరుని మరలు గొల్పుటకు విష్ణువు మోహినీ రూపం ధరించినందుకు లక్ష్మీదేవి సృష్టిలో స్త్రీ శక్తియే అధికమని వాదిస్తుంది. స్త్రీ పురుషులలో ఎవరు అధికులో నిర్ణయించుటకొనటకు భూలోకవాసులకు ముక్తి మార్గం ప్రబోధించుటకూ అవతారం ధరింపమని నారదుడు ప్రార్థిస్తాడు. మహా విష్ణువు మచ్చీంద్ర నాధుడుగా అవతరించి తారకనామ స్మరణే ధన్యోపాయమని ప్రబోధిస్తూ సర్వసంగపరిత్యాగియై సంచరిస్తూ వుంటాడు. భక్తుల కోరికలు తీరుస్తూ వుంటాడు. మచ్చీంద్రుని విభూతి మహిమ వలన శంకరుడు గోరఖ్‌గా అవతరించి మచ్చీంద్రునకు శిష్యుడౌతాడు.

లక్ష్మీదేవి కామరూప దేశరాణి తిలోత్తమగా అవతరించి పురుషద్వేషిణిగా వుంటుంది. తన రాజ్యంలో పురుషులంతా బానిసలుగా ప్రకటించి స్త్రీ సామ్రాజ్యం స్థాపిస్తుంది. ఆ సమాచారం విని మచ్చీంద్రుడు కామరూపదేశంలో ప్రవేశిస్తాడు. స్త్రీ శక్తికి లొంగిపోవలసిందిగా రాణి హెచ్చరిస్తుంది. అనేక విధాల మచ్చీంద్రుని మహిమ ముందు ఆమె మాయలు విఫలమౌతాయి. రాణి మచ్చీంద్రునకు పాదదాసిగా మారి ఆయనను తన ప్రేమపాశంతో బంధిస్తుంది. మచ్చీంద్రుడు ఆమెను భార్యగా స్వీకరిస్తాడు. వారి ప్రేమ ఫలంగా మీన నాధుడు జన్మిస్తాడు.

తన గురువు కామ మోహాలకు లోబడ్డాడని అంతర్వాణి ప్రబోధంవలన గ్రహించి ఆయనను తీసుకురావటానికి గోరఖ్ బయలుదేరతాడు.

గోరఖ్ తన గురుదేవులను వెంటతీసుకు వెళ్ళగలిగాడా? రాణితిలోత్తమ స్త్రీ జాతి ఆధిక్యతను ఎలా నిరూపించింది?

అవతారమూర్తియైన మచ్చీంద్రనాధుడు ఈ సమస్యను ఎలా పరిష్కరించాడు?

తెలుసుకోవాలంటే

వెండి తెరపై చూడండి.

పాటలు

శ్లోకం : 1

శాంతాకారం భుజగ శయనం
పద్మనాభం సురేశం
విశ్వాకారం గగన సదృశం
మేఘవర్ణం శుభాంగం
లక్ష్మీకాంతం కమల నయనం
యోగిన హృద్యాన గమ్యం
వందే విష్ణుం భవ భయ హరం
సర్వ లోకైక నాథం॥

రచన: గబ్బిట వెంకట్రావు　　శ్లోకం : 2　　పాడినవారు: కోరస్

హర హర పురహర శంభోశంకర
భక్తవశంకర మహాదేవా
జయ జయహే రజతాచల మందిర
లోక శుభంకర సాంబశివా
పన్నగ భూషణ పాప విమోచన
ఫాల విలోచన జగదీశా
సకలాధీశ్వర శశాంక శేఖర
సాధు జనావన పరమేశా
సాంబశివా జగదీశా పరమేశా

రచన: గబ్బిట వెంకట్రావు　　శ్లోకం : 3　　పాడినవారు: కోరస్

అకళంక దీక్షతో అసురలూ సురలూ
అహిరాజు త్రాడుగా అద్రి కవ్వముగ
క్షీర సాగరమును చిలికేటి వేళ
కామధేనువు పుట్టె కామితము లొసగ
దిగ్గజంబుల కాంతి తేజరిల్లంగ
తెల్లయేనుగు పాలవెల్లిలో కదలె
అఖిల లోకంబులకు ఆనందకరముగా

కల్పకము జనియించె కాంక్షలను దీర్ప
సురలోక సౌఖ్యముల పరమార్థ ఫలముగా
ఆనంద మంజూష అప్సరస వెలసె
అనదృశంబగు కాంతి దశ దిశలు నిండ
భాస్కరుండుదయించె ప్రబల తేజమున
చల్లనీ వెన్నెలా జగతికే వన్నెగా
ఆనంద కిరణుండు చంద్రుడు జనించె
ఆ దేవ దానవుల యత్న ఫలితమ్ము
అంబోధి వెల్వడియె అమృత కలశమ్ము

రచన - దాశరధి   పాట: 1   పాడినవారు:-ఎస్. జానకి

పల్లవి :- సుధ మీకే మీకే ఇవ్వనా।
అధరం మధురం అమృతం మధురం
మీకేమేమి యివ్వాలో తెల్పనా! ॥పల్లవి॥

చరణం:- ఝళం ఝళం ఝళ నాట్యమాడుతూ
జగమే మరిపించనా। మిన్నే మురిపించనా
తళుక్ తళుక్కని మెరుపు తీగెలా
తహతహలాడించనా। మమతలు పండించనా
ఓరచూపుతో వలపు పిలుపుతో
వింతమాయలో ముంచనా ॥సుధ॥



చరణం:- దేవదానవుల ఆశలుతీర్చే
దేవివి నీవేనురా! మీ దేవివి నీవేనురా!
మోహపాశమున ముగ్ధుల చేసే
మోహిని నీవేనురా! జగన్మోహిని నీవేనురా!
యెంతవారికీ అంతుదొరకని
విశ్వరూపిణి నీవేరా!

పాడినవారు-
రచన:- గబ్బిట వెంకట్రావు పాట: 2 ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి:- తారకనామమె మధురమురా ఆ
స్మరణే ముక్తికి మార్గము రా
పలుకలపులతో పరుగిడువారికి
ఫలితము శూన్యమురా ॥తారక॥



అందరు మానవలోకపురా ఈ
అంతరములు నీ కెందుకురా
మానవసేవే మాధవ సేవా
మనుషులు దీనిని మరువరాదురా ॥తారక॥

కలిమీ బలిమీ అధికారాలు
కమలకు వేయుము పొరలూ తెరలూ
జీవితమే ఒక గారడిరా
నీవూ నేనను భేదమేలరా ॥తారక॥

సత్యము ధర్మము సాధించుటకే
నారాయణుడే నరుడౌరా
ఈ పరమార్థము తెలిసిన నరుడే
నారాయణుడై వెలుగు జూపురా ॥తారక॥

రచన: దాశరథి పాడినవారు: పి బి శ్రీనివాస్:

రామా! సుగుణధామా!

రఘురామా! సుగుణధామా!
దశరథరామా! తారకరామా!
రవికులసోమా! రాజచంద్రమా!
రామ సుగుణధామా

రఘురామ! సుగుణధామా... ... ...
రామ్ రామ్ రామ్

రచన: ఆరుద్ర   పాట: 3   పాడినవారు: పి. సుశీల



పల్లవి:- మగరాయ పంతామేలరా నే
మరుజాతి తాళజాలరా నా
వన్నెలు చిన్నెలు నిన్నే కోరెరా॥ఓమగ॥

చరణం:- చిగురాకు బాకు అవల రాజు దూసె
సెగలాటి వెలుగు నెలరాజు కాసె
ఎలదేటి మనసు దోచిచేను రారా ఎద
మదనాగ్ని రేగేను మారాములేల ॥మగ॥

నిను చూడగానె నానెమ్మేను పొంగె
నిను చేర అందాల కెమ్మోవి ఊరె
చెమరించె కన్నుల వన్నెల రారా అను
రాగాల భోగాల లాలన కాయ ॥మగ॥
మన కోసమే ఈ పొదరిల్లు పూచె
పొదరింటిలోన ఆ విరిపాన్పు వేచె
వలచింది వనిత అలుసేలరా నీ
నగుమోము కనలేని నా బతుకేల ॥మగ॥

రచన - డా॥ సి నారాయణ రెడ్డి
పాట: 4   పాడినవారు
ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల

అతను:- ప్రణయరాగ వాహినీ
చెలీ వసంత మోహినీ ॥ప్రణయ॥
ఆమె:- మదిలో ఏవో మధులే కురిసె
మధుర మధుర యామిని
ప్రణయరాగ జీవనా
ప్రియా! వసంత మోహనా ॥ప్రణయ॥
చరణం 1. అతను:- మలయ పవన మాలికలు
చెలితో పలికె ఏమని
ఆమె:- పొదరింట లేడు పూవింటివాడు
ఎదురుగా ఉన్నాడని ॥ప్రణయ॥



చరణం: 2 ఆమె:- లలిత శారద చంద్రికలు
అలలై పాడేను ఏమని
ఆతను:- పదునారు కళల పరువాల సిరుల
పసిడి బొమ్మవు నీవని ॥ప్రణయ॥

రచన:- శ్రీ శ్రీ పాట: 5 పాడినవారు పి. సుశీల



పల్లవి:- ఘల్లు ఘల్లు మని అందెలు మ్రోగ
ఝల్లుఝల్లుమని డెందము రేగ
ఆనంద నాట్యం చేయనా!
అనురాగ బంధం వేయనా!

చరణం:-1 ఉయ్యాలలూగించు నాలేత వయసు
నయ్యాట లాడించు నామేని సొగసు
పరవశ మొందించు మెరిసేటి వేళ ॥ఘల్లు॥

చరణం2 గులాబీల చెక్కులమీద తొలికే ఎరుపు
విలాసాల కన్నుల నిండా మెరిసే మెరుపు
తేనెల సోనలు కురిసేటి వేళ ॥ఘల్లు॥

చరణం 3 పసిడి వన్నెల లేడినై
వేయికన్నుల నెమలినై
ముల్లోకాలను మైమరపించే మోహన నాట్యం చేయనా ॥ఘల్లు॥

రచన: ఆరుద్ర   పాట: 6   పాడినవారు: పి. సుశీల, రామకృష్ణ



పల్లవి:- రారా! రజనీకరా!
రారా రజనీకరా! నను
చేకోరా రాకా సుధాకరా! ॥రారా॥

చరణం: 1 కలువను ముద్దు చెలువను
విన్నపాలు వినీను కదరా
పరువమంతయు పదను తేరినది
మురిపించి తమిదీర వన్నెలరా ॥రారా॥

చరణం. 2 ఆమని మధుర యామిని
మదన తాపాన్ని రేపేనురా
కమల అవరా కళల తాకరా
కలకాల మీ హాయి కైసేయరా ॥రారా॥

రచన: గబ్బిట వెంకట్రావు   పాట: 7   పాడినవారు: ఎస్ పి. బాలసుబ్రహ్మణ్యం


పల్లవి:- విలయమే సాగదా
ప్రళయమే పొంగదా
స్వార్థమె జీవిత పరమార్థముగా
మంచిని వంచన చేసిన వేళ ॥విల॥



చరణం:-1 మానవ ధర్మము మమతా బంధము
మాయమైన యీ లోకానా
అత్యాచారము అహంకారమే
ఆవరించు యీ కాలానా
మౌనము బూనెదవేలా
స్వామీ! నీకిది మేలా ॥విల॥

చరణం:- 2 అంధకారమే పటాపంచలై
అమరజ్యోతులు వెలగాలి
ప్రజా జీవితం స్వర్గసీమగా
బంగరు ముగ్గులు నిలవాలి
పులకలు వేసే ఉత్సాహంతో
పచ్చతోరణం రావాలి
అమరజ్యోతులు వెలగాలి
బంగరు ముగ్గులు నిలవాలి
పచ్చతోరణం రావాలి

అలక్ నిరంజన్


P.S.R. పిక్చర్స్ వారి
మాయా మశ్చీంద్ర
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం: స్పెషల్ ఎఫెక్ట్స్:
బాబూభాయి మిస్త్రీ
నిర్మాత:
పింజల సుబ్బారావు